# జనవాహిని

ఎడిటర్: పెద్ది సౌమ్య  పబ్లిషర్ : తెలంగాణ  శుక్రవారం 12-7-2024  సంపుటి :1  సంచిక :15  పేజీలు : 8  వెల : 5-00


## ఉత్తరాంధ్ర అభివృద్ధి కీలకం కానున్న భోగాపురం ఎయిర్ పోర్టు



4లో

బురదచల్లడం ఆపి

## ఓటమిని సమీక్షించుకోండి

విమర్శలతో నిజాలను కప్పిపుచ్చలేరు

బిఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్‌బాబు విమర్శలు



2లో

## వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పాడిగింపునకు ప్రభుత్వం ఆమోదం




వివరాలు 2లో



# ఆదాయ లక్ష్యాలను చేరుకోవాల్సిందే

ఆదాయం తెచ్చే శాఖలపై సిఎం రేవంత్ సమీక్ష

గత ఆర్థిక సంవత్సరాన్ని మించి రాబడులు రాబట్టాలి

రాబడి కోసం ప్రతి విభాగం కఠినంగా ఉండాల్సిందే

ప్రధాన శాఖలన్నీ ఆదాయం వసూళ్లలో ముందుండాలి

హైదరాబాద్,జూలై11జనవాహిని

రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై, పన్నుల వసూళ్లపైన అధికారులు నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునర్ వ్యవస్థీకరించుకోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలని దిశా నిర్దేశర చేశారు. ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు,

- మిగతా 2లో పేజీలో



# అదుపుతప్పిన శాంతిభద్రతలు

- కుప్పకూలుతున్న రియల్ రంగం
- పాతకశీర్షికల్లో వార్తలు వస్తున్నా లేని చలనం
- రేవంత్ ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్,జూలై11 జనవాహిని

ఈ మహానగరానికి ఏమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రియల్ రంగం కుప్పకూలిపోతుండగా, శాంతిభద్రతలు అదుపు తప్పాయని అన్నారు. ప్రముఖ పత్రికలు కూడా ఈ నగరానికి ఏమైందని ప్రముఖంగా వార్తలు రాస్తున్నాయంటే నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని అర్థమని వివరించారు. పరిపాలనా అనుభవం లేని నాయకత్వం ఎలా ఉంటుందో హైదరాబాద్ నుంచి తెలంగాణ పల్లెటూరు వరకూ అంతటా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు . 'బ్రాండ్ హైదరాబాద్' ఎందుకు మసకబారుతోంది . విశ్వనగరంగా ఎదుగుతున్న వేళ.. ఎందుకింత కళ కోల్పోతోందని సగటు హైదరాబాదీకి

- మిగతా 2లో పేజీలో

## సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్

- సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్
- కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టించండి
- కేంద్రమంత్రిగా ఈ అవకాశం ఉపయోగించండి
- గతంలో అనేకమార్లు విన్నవించినా ఫలించలేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్‌కు కెటిఆర్ లేఖ



వివరాలు 2లో

## రైతుల అభిప్రాయాల మేరకు రైతుభరోసా

- పకడ్బందీగా పథకం అమలుకు చర్యలు
- సలహాలను సేకరించిన కేబినెట్ సబ్ కమిటీ
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో పర్యటించిన మంత్రులు
- నిజమైన రైతులకే సహాయం అందిస్తామన్న భట్టి




వివరాలు 2లో

## సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు



- సామాన్యులకు అందుబాటులోకి బియ్యం,పప్పులు
- రాష్ట్ర వ్యాప్తంగా 284 ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయం
- త్వరలో చక్కెర, చిరు ధాన్యాలు అందించేందుకు చర్యలు
- పకడ్బందీగా ప్రజా పంపిణీ వ్యవస్థ అమలుకు కృషి
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



## ఫోన్ ట్యాపింగ్ కేసుతో సంబంధం లేదు

- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లేఖ
-ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ల మొరాయింపు

నిలిచి పోయిన రిజిస్ట్రేషన్లు




వివరాలు 2లో

# ఏపీలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు - జాబితా ఇదే

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులను జారీ చేశారు. సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ గా జయలక్ష్మి నియమితులయ్యారు.రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా కాంతీలాల్ ను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఐఏఎస్ అధికారుల బదిలీల వివరాళ/ – తాజా జాబితా బీ అటవీశాఖ స్పెషల్ సీఎస్‌గా అనంతరామును నియమించగా, రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా కాంతీలాల్‌ను, సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ గా జయలక్ష్మిని నియమించారు. ల్యాండ్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ సీఎస్‌గా రామ్ ప్రకాష్ సిసోడియాను, పెట్టుబడులు మౌలిక వసతులు కార్యదర్శిగా సురేష్ కుమార్ను , ఏపీ పరిశ్రమలు శాఖ డైరెక్టర్‌గా సి. శ్రీధర్ను ఏపీ ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శిగా జే నివాస్ను, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా వి.విజయరామరాజును నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. క్రీడలు యువజన సర్వీసుల శాఖ కార్యదర్శిగా వివేక్ యాదవ్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఏ సూర్యకుమారి,

సమాచారశాఖ డైరెక్టర్‌గా హిమాన్షు శుక్లాను, ఐటీ శాఖ కార్యదర్శిగా శౌరబ్ గౌర్‌కి అదనపు బాధ్యతలు అప్పగించారు. పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శిగా ఎన్.యువరాజ్ ను , మైనారిటీ వెల్ఫేర్ కార్యదర్శిగా హర్షవర్ధన్ ను, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా కన్నబాబును బదిలీ చేయగా గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా కన్నబాబుకి అదనపు బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఢిల్లీ రావు నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.ఐపీఎస్ అధికారుల బదిలీ%ౌ.ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఇద్దరు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులను జారీ చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ గా హరీశ్ కుమార్ గుప్తాను బదిలీ చేశారు. కుమార్ విశ్వజిత్ ను రాష్ట్ర హెూంశాఖ కార్యదర్శిగా నియమించారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ల మొరాయింపు

హైదరాబాద్,జూలై11 తెలంగాణ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యల కారణంగా సేవల్లో అంతరాయం కలుగుతున్నది. ఆధార్ లింక్ కాకపోవడంతో కార్యాలయాల్లో సేవలు స్తంభించాయి. యూడీఐఏలో ఈకేవైసీలో వెరిఫికేషన్ లో సాంకేతిక సమస్య తలెత్తింది. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన జనం కార్యాలయం వద్ద పడిగాపులు కాశారు. ఇండ్లు, ప్లాట్ల క్రయ విక్రయాల కోసం స్లాట్ చేసుకున్న వారంతా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద గంటల తరబడి నిరీక్షించారు. గురువారం స్లాట్ బుక్ చేసుకున్న రిజిస్ట్రేషన్లు శుక్రవారం పూర్తి చేస్తామని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా 140 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. వాస్తవానికి ప్రతిరోజూ రాష్ట్రవ్యాప్తంగా 5వేల నుంచి 7వేల రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. దీంతో రూ.60కోట్ల నుంచి రూ.70కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. గతంలో ఇదే తరహాలో సాంకేతిక సమస్య తలెత్తిన విషయం తెలిసిందే.

## బురదచల్లడం ఆపి ఓటమిని సమీక్షించుకోండి

హైదరాబాద్,జూలై11 బీఆర్ఎస్ నేతలు తమపై బురద చల్లడం ఆపి ఓటమిని సమీక్షించు కోవాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. అధికారం కోల్పోయి ఏడు నెలలైనా బీఆర్ఎస్ పెద్దలు ఇప్పటికీ భ్రమాలోకం నుంచి బయటకు రాలేకపోతున్నారని విమర్శించారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల భంగపాటు తర్వాత లోపం ఎక్కడుందో సమీక్షించుకోవాల్సింది పోయి ప్రభుత్వంపై బురద చల్లడంపైనే దృష్టి పెట్టారని మండిపడ్డారు. గురువారం గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వ లోటుపాట్లను ఎత్తిచూపితే స్వాగతిస్తాంమని తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం



హైదరాబాద్: హైదరాబాద్‌లో భారీ వర్షం పడుతోంది. భారీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది.లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నగరంలోని ఫిలింనగర్, జూబ్లీహిల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, నాంపల్లి, మాసబ్ ట్యాంక్, మెహదీపట్నం, సికింద్రాబాద్, బేగంపేట, ప్యాట్నీ, రసూల్‌పుర, సోమాజిగూడ, అమీర్‌పేటలో భారీ వర్షం పడుతోంది. వర్షం పడుతుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నెలకొంది. జీహెచ్ఎంసీ సహాయక చర్యలు చేపట్టింది.

## ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ విజ్ఞప్తి



న్యూఢిల్లీ, జులై 11: ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో గతేడాది మేలో ఘర్షణలు చెల రేగాయి. దాంతో ఆ రాష్ట్రం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో మణిపూర్‌ను సందర్శిం చాలని ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు.ఆ రాష్ట్ర ప్రజల వేదన వినాలని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సూచించారు. అందుకు సంబంధించిన 5 నిమిషాలు నిడివి గల ఓ వీడియోను గురువారం రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. మణిపూర్ రాష్ట్రం రెండుగా విభజితమైందన్నారు. మణిపూర్‌లో ఘర్షణలు అనంతరం ఆ రాష్ట్రానికి తాను మూడోసారి వెళ్లానన్నారు.

# అదుపుతప్పిన శాంతిభద్రతలు

(మొదటి పేజి (తరువాయి)

అనిపిస్తుందని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ ను ప్రేమించే ప్రతిఒక్కరిలో ఇదే ఆవేదన ఉందని తెలిపారు. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న నగరంలో వరుస హత్యలు.. అంతరాష్ట్ర ముఠాలు పెరిగిపోతున్నాయని,పేట్రేగిపోతున్న అన్నారు. రాజధాని హైదరాబాద్‌లో శాంతి లేదని.. నగర ప్రజల జీవితాలకు భద్రత లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం గారు స్వయంగా పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వస్తున్నా.. పోలీసింగ్‌పై కమాండ్ ఏది అని ప్రశ్నించారు.

క్షీణిస్తున్న శాం తిభద్రతలపై కంట్రోల్ ఏది అని నిలదీశారు. ఓవైపు.. కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం.. పరిపా లనా వైఫల్యాన్ని వేలెత్తి చూపుతోందని తెలిపారు. మరోవైపు.. పడగవిప్పిన హత్యల సంస్కృతి.. ప్రతి కుటుంబంలో వణుకు పుట్టిస్తోందన్నారు. ఇంకోవైపు.. తరలిపోతున్న పెట్టుబడుల పర్వం.. యువత ఉపాధి అవకాశాల్ని దెబ్బతీస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పవర్ లోకి రాగానే గడియ గడియకు ఏమిటీ.. పవర్ కట్ అని కేటీఆర్ ప్రశ్నించారు. సేఫ్ సిటీగా ఉన్న మహానగరంలో క్రైమ్ రేట్ ఎందుకు పెరిగిపోతుందని నిలదీశారు. ఇదేనా మీరు తెస్తానన్న మార్పు అని మండిపడ్డారు.

విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి.. పదేళ్లు కష్టపడి పునాదులు వేస్తే.. అధికారంలోకి రాగానే ఆగం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంతో పోటీపడే నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రగతికి అర్ధాంతరంగా బ్రేకులు వేస్తే ఎలా ?? దేశ రాజధాని చుట్టూ.. రాజకీయ చక్కర్లు కొట్టడంపై ఉన్న శ్రద్ధ.. చిక్కుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర రాజధానిపై లేకపోతే ఎలా ?? అని మండిపడ్డారు.



హైదరాబాద్ అంటే.. కేవలం రాజధాని కాదు..తెలంగాణ ఎకనమిక్ ఇంజన్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకనైనా.. కాంగ్రెస్ సర్కారు మేల్కొనకపోతే.. మన హైదరాబాద్ దెబ్బతింటే.. యావత్ దేశానికి కూడా నష్టమని కెటిఆర్ తెలిపారు.

# సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్

హైదరాబాద్,జూలై11 ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకుని రావాలని కోరుతూ కేంద్రమంత్రి బండి సంజక్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. అయితే రెండోసారి మీరు ఎంపీ కావటం, కేంద్రంలో కూడా మంత్రిగా పదవి దక్కటంతో సిరిసిల్ల నేతన్నలకు సేవ చేసేందుకు మీకిది సరైన సమయం అని గుర్తించండి అని తెలిపారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని గుర్తు చేశారు. అనేకసార్లు పవర్‌లూమ్ క్లస్టర్ కోసం పదిసార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ సారైనా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తెప్పించండి. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి. ఈసారి కేంద్రబడ్జెట్‌లో సిరిసిల్లకు శుభవార్త అందేలా చూడాలని బండి సంజయ్‌ను కేటీఆర్ కోరారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని కేటీఆర్ కోరారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ప్రధాని మోదీని ఒప్పించి సిరిసిల్లా మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, మీరు ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల క్రితం ఎన్నికయ్యారు కానీ నేతన్నలకు ప్రతిసారి నిరాశానే ఎదురైందన్నారు. గతంలో పదేళ్లుగా సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చేందుకు తాను ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్రం నుంచి సరైన స్పందన రాలేదన్నారు. సుమారు పదిసార్లు కేంద్రంలో స్మృతి ఇరానీ, అరుణ్ జైట్లీ వంటి అనేక మంది మంత్రులను నేను స్వయంగా కలిసినా దక్కింది శూన్యం అన్నారు. బండి సంజయ్‌ను కూడా ఎన్నోసార్లు ఈ అంశంలో సహకారం అందించాలని కోరినప్పటికీ మీరు పట్టించుకోలేదని అన్నారు. ఈ సారి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ఈ బ్జడెట్‌లో సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ కస్టర్‌ను ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సిరిసిల్లలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయని, ఉపాధి లేక ఇక్కడి కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న సంగతి మీరు గుర్తించండన్నారు. గత ప్రభుత్వం నేతన్నల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ సర్కారు పాతరేయడంతో చేనేత రంగం మరోసారి పదేళ్ల తర్వాతా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. సిరిసిల్ల నేతన్నలను ఆదుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరినా, ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు కష్టాల్లో ఉన్న ఈ కీలక సమయంలో వారిని ఆదుకునే మంచి అవకాశం ఇప్పుడు కేంద్రం చేతుల్లో ఉందన్నారు.

# రైతుల అభిప్రాయాల మేరకు రైతుభరోసా

ఆదిలాబాద్,జూలై11 క్షేత్రస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి పూర్తిస్థాయి మార్గదర్శకాలతో 'రైతుభరోసా' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో రైతు భరోసా విధివిధానాల ఖరారుపై ఉమ్మడి అదిలాబాద్ జిల్లా రైతుల నుండి అభిప్రాయాలు, సలహాలను కేబినెట్ సబ్ కమిటీ సేకరించింది. కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కీలకమైన రైతు భరోసా పథకాన్ని ప్రజాక్షేత్రంలో రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేసి తీరుతుందన్నారు. అన్ని జిల్లాల్లో కేబినెట్ సబ్ కమిటీ పర్యటించి ప్రజా క్షేత్రంలో అభిప్రాయాలు సేకరించి ఈ అసెంబ్లీలో నివేదిక పొందుపరుస్తామని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసుతో సంబంధం లేదు

హైదరాబాద్,జూలై11 ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు రాసిన లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూన్ 23న ఆయన జూబ్లీహిల్స్ పోలీసులకు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు సంబంధం లేదని అందులో పేర్కొన్నారు. జూన్ 26న తాను భారత్‌కు రావాల్సిందని.. ఆరోగ్యం బాగోలేక అమెరికాలో ఉండిపోవాల్సి వచ్చిందని వివరించారు. క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు చెప్పారు. అమెరికా వైద్యుల సూచనతో అక్కడే చికిత్స పొందుతున్నట్లు ప్రభాకర్‌రావు తెలిపారు.నాకు గతంలో ఉన్న మలిగ్నెంట్ క్యాన్సర్‌తో పాటు ఇప్పుడు బీపీ పెరిగింది. నాపై అసత్య ఆరోపణలు చేస్తూ మీడియాకు లీకులు ఇస్తున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పొడిగింపునకు ప్రభుత్వం ఆమోదం

అమరావతి: వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం పొడిగింపునకు సీఎం చంద్రబాబు నాయుడి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రికి సమాచార శాఖ ప్రతిపాదనలు పంపిం చింది.వైద్యారోగ్య శాఖ మంత్రి పంపిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆమోదముద్ర వేశారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీం ద్వారా 11,200 మంది జర్నలిస్టులకు, 34 వేల మంది కుటుంబ సభ్యులకు లబ్ధి జరుగుతోందని ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని భరోసా ఇచ్చారు.

# ఆదాయ లక్ష్యాలను చేరుకోవాల్సిందే

(మొదటి పేజి (తరువాయి)

రవాణా విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తాను సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశ మవుతారని చెప్పారు. ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. పెట్రోలు, డీజిల్ పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని



అధికారులను సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందని చర్చ జరిగింది. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు,పభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుం టాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

## 75 శాతం హాజరు ఉంటేనే తల్లికి వందనం రూ.15,000



విశాఖపట్నం :- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 11
ఏపీ ప్రభుత్వం అందించనున్న తల్లికి వందనం పథకానికి హాజరు నిబంధనను విధించింది. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం కింద రూ.15 వేల ఆర్థికసాయం అందిస్తామని టీడీపీ కూటమి సూపర్ సిక్స్ లో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విషయం తెలిసిందే. 1 నుంచి 12వ తరగతి విద్యార్థుల వరకు ఈ పథకం కింద రూ.15 వేలు అందిస్తామని పేర్కొన్నారు. ఇది పొందాలంటే విద్యార్థి హాజరు 75 శాతం ఉండాలనే షరతు విధించారు.

## టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్..



పటాన్చెరు (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
టిజిఐఐసి చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డి ని పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్ బషీర్ బాగ్ లోని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిన సంగారెడ్డి జిల్లాకు టిజిఐఐసి చైర్మన్ పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు
.టీజిఐఐఏసీ చైర్మన్ గా నియమితులైన సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సహకారంతో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బీహెచ్ఈఎల్ లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారికి కుమ్మర్ల తొలి బోనం.



పటాన్చెరు( జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి తొలి బోనం సమర్పణ కార్యక్రమానికి తెల్లాపూర్ కుమ్మర మహిళ సంఘం ఆహ్వానం మేరకు బీహెచ్ఈఎల్ లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం లో బోనాల ఉత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ మున్సిపాలిటీ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొనడం జరిగింది

## టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ని కలిసిన నీలం మధు..



పటాన్చెరు (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
టిజిఐఐసి చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డి ని నీలం మధు హైదరాబాద్ బషీర్ బాగ్ లోని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు.
అనంతరం నీలం మధు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిన సంగారెడ్డి జిల్లాకు టిజిఐఐసి చైర్మన్ పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. టీజిఐఐఏసీ చైర్మన్ గా నియమితులైన సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సహకారంతో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఏపిలో సర్పంచ్ లకే మళ్ళీ అధికారం

- గ్రామ పంచాయతీలతో సచివాలయాలు అనుసంధాన
- తద్వారా గ్రామాల అభివృద్ధి
- ప్రయత్నాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాఖపట్నం:- జన వాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 11 గ్రామ పంచాయతీలకు మళ్ళీ మంచిరోజులు రానున్నాయి. సర్పంచ్‌లకు మళ్లీ అధికారాలు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ గ్రామ పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. సచివాలయ వ్యవస్థను తీసుకు రావడంతో గ్రామ పంచాయతీలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నాయి. పంచాయతీలకు మంజూరైన 14, 15 ఆర్థికసంఘం నిధులను వైసీపీ సర్కారు ఇతర అవసరాలకు దారిమళ్లించేది. దీంతో పాలక వర్గాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. అయితే, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని యోచిస్తోంది. సచివాలయాలను గ్రామ పంచాయతీలతో అనుసంధానం చేసేలా అడుగులు వేస్తోంది. సర్పంచ్‌లకే పూర్తి అధికారాలు అప్పగించాలని భావిస్తోంది. జిల్లాలో 30 మండలాల పరిధిలో 912 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 647 సచివాలయాలు ఉన్నాయి. కార్పొరేషన్, మున్సిపాల్టీల పరిధిలో మరో 75 సచివాలయాలు (ఇచ్ఛాపురం-10, పలాస-16, ఆమదాలవలస-11, శ్రీకాకుళం-38)ఉన్నాయి. అయితే, ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా గ్రామ పంచాయతీలకు వెళ్లకుండా సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు. సచివాలయాల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలకు ఉన్నా అందులో పనిచేసే ఉద్యోగులు వారి పరిధిలో లేకుండా పోయారు. వాటి పర్యవేక్షణను రెవెన్యూ శాఖకు అప్పగించింది గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం. కనీసం పంచాయతీ సాధారణ నిధులు ఖర్చు చేయడానికి కూడా అభ్యంతరాలు తెలిపింది. తమకు హక్కులు కల్పించాలని సర్పంచ్‌లు పలుమార్లు వైసీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పాలకులు పట్టించుకోలేదు. దీంతో అటు సర్పంచులు కాని ఇటు పంచాయతీ కార్యదర్శులు గాని ఏమీ చేయలేకపోయారు. నిధుల ఖర్చు విషయంలో జగన్ సర్కారు కట్టడి చేయడంతో పంచాయతీల్లో కనీస వసతులు సమకూర్చడానికి ఆపసోపాలు పడ్డారు. కొన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు వేతనాలను సకాలంలో చెల్లించలేకయారు. చిన్నచిన్న మరమ్మతు పనులకు బిల్లులు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆదాయం ఉన్న పంచాయతీలదీ ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో




పంచాయతీ వ్యవస్థకు గత వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అధికారులతో వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.
సచివాలయ ఉద్యోగులను పంచాయతీలకు అనుసంధానం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. సర్పంచ్‌లకు అధికారం అప్పగించడం ద్వారా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు సత్వర సేవలు అందుబాటు లోకి తెచ్చేలా అడుగులు వేస్తోంది.

# మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష




సంగారెడ్డి జిల్లా (జనవాహిని న్యూస్ ఇంచార్జ్ శ్రీనివాస్)సంగారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ నటరాజ్ థియేటర్ వద్ద భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి విచ్చేసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా రైతులకు ఇస్తానన్న రెండు లక్షల రుణమాఫీని కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ రైతులను ముంచేస్తున్నారని రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీని బీసరత్తుగా ఇవ్వాలని లేని పక్షంలో రానున్న రోజులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మరియు సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ బ్యాంకుల ముందు రుణమాఫీ కోసం పంట పెట్టుబడి కోసం రుణాల కోసం విసిగి పోతున్నారని వెంటనే రుణాలను మాఫీచేసి రైతు లకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా



ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి కృష్ణారెడ్డి రాజిరెడ్డి శివకుమార్ చల్లా ప్రభాకర్ రెడ్డి మందుల నాగరాజ్ కసిని వాసు రాజు గౌడ్ విజయ్ కుమార్ పుల్లంగరి సురేందర్ మీనా గౌడ్ ద్వారకా
రవి పాపయ్య సదానంద చారి బుర్ర ప్రవీణ్ యాదవ్ శ్రీనివాస్ సుధాకర్ లింగమూర్తి చరక లక్ష్మీ పవన్ తేజస్విని రాములు మరియు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మంగళగిరిలో వైభవంగా ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర!

### రథాన్ని లాగి యాత్రను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

మంగళగిరి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంగళగిరిలో ఇస్కాన్ ఆధ్వర్యాన శ్రీ జగన్నాథుని రథయాత్ర వైభవంగా సాగింది. మంగళగిరి బస్టాండు వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీ జగన్నాధుడు, బలరాముడు, సుభద్రల విగ్రహాలకు తొలుత హారతి ఇచ్చిన లోకేష్... అనంతరం రథాన్నిలాగి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ , హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. భక్తులు దారి పొడవునా శ్రీ జగన్నాథుని రథం ముందు పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు ఒడిశాలోని పిప్లి నుంచి తెప్పించిన రంగుల పందిరి ప్రధాన ఆకర్షణగా నిలచింది. కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది. ఇందులో భాగంగా గురువారం మంగళగిరిలో నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు. ఇప్పుడు అందరి దృష్టి మంగళగిరి







వైపే ఉంది ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు.





# భక్తులు కు కనువిందు జగన్నాధుడు

**- వరాహ నరసింహ అవతారాలతో**

**-భక్త కోటి పరవశము**

**-లక్షల్లో భక్తులు రాక... సందడి గా ఉత్సవము**



విశాఖపట్నం:- జనవాని న్యూస్ ఇంచార్జ్ :- జులై 11 లోకానికి వెలుగులు ప్రసాదించే ఆ జగన్నాధస్వామి తన దివ్య అవతారాల తో భక్తులు కు కనువిందు చేస్తున్నారు. ఇక అవతారాల్లో అన్నిటి కంటే ముఖ్యమైన వరాహ, నారసింహ అవతారాల్లో జగన్నాధ స్వామి ని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు పరవశించి పోయారు. బుధవారం వరాహ గురువారం నృసింహ అవతారాల్లో స్వామి దర్శనం ఇచ్చారు.స్థానిక టర్నర్ సత్రం కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ జగ న్నాథ స్వామి వారి రథయాత్రలో భాగంగా గురువారం శ్రీ స్వామి వారు నృసింహావతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.తెల్లవారుజామునుండే స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు దీరారు సాలిపేట వరకు క్యూ లైన్లు చేరుకున్నాయి. గురు వారం కావడంతో స్వామి వారిని దర్శించు కునేందుకు భక్తులు పోటీ పడ్డారు.మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరిం చాయి. శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్ మరియు దేవదాయ శాఖ సహాయ కమీషనర్ కె.శిరీష, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డిల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శ్రీ ఎంబరుమన్నార్ స్వామి, కోదండరామ స్వామి ఆలయాల ఈఓ నీలిమ, శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థా నం ఈఓ కె.గాయత్రి, శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ రమాబాయిలు రథోత్సవంలో పాల్గొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందజేశారు ఈ నేపథ్యంలోనే సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను భాబు జగన్నాధ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాహ, నరసింహ అవతారాలు ఎంతో విశిష్టమని గంట్ల శ్రీను భాబు పేర్కొన్నారు. అటువంటి రెండు అవతారాల కలయిక సిరి లోలికి%ూ%చే స్వామి సింహాద్రి నాధుడు అన్నారు.. జగన్నాధ ఉత్సవాల నిర్వహణ అద్భుతం అని శ్రీను బాబు కొనియాడారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి కీలకం కానున్న భోగాపురం ఎయిర్ పోర్టు



విశాఖపట్నం:- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 11 ఇదొక పెద్ద అసెర్ట్. భవిష్యత్ లో పెద్దఎత్తున అభివృద్ధి చెందబోయే నగరం. ఈ ఎయిర్‌పోర్టుతో విశాఖపట్నం, విజయనగరం కలిసిపోతుంది. ఇక్కడ నుంచి శ్రీకాకుళం కూడా కలిసే అవకాశం ఉంది. ఎందుకంటే శ్రీకాకుళం 50 కిలోమీటర్లు, విశాఖపట్నం 50 కిలోమీటర్లు. ఆ సెంటర్ లో ఈ ఎయిర్‌పోర్టు వస్తోంది. ఫేజ్-1లో భోగాపురం వరకు బీచ్ రోడ్డు, ఫేజ్-2లో ఇంకో 50 కిలోమీటర్లు శ్రీకాకుళం, ఫేజ్-3లో మూలపేట పోర్టు వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీంతో మూలపేట నుంచి సమాంతర హైవే, బీచ్ రోడ్డు ఇప్పుడున్న హైవేకు అనుసంధానమైతే, మధ్యలో కొన్ని కనెక్టివీలు పెట్టుకుంటే పారిశ్రామికాభివృద్ధికి ఇదొక అద్భుత నగరంగా మారుతుంది. మరే నగరం, ప్రాంతం కూడా దీనికి తలదన్నేలా ఉండవు. ఎప్పట్నుంచో చెబుతున్నా.. ఇదే నా కల. దానిని ఇప్పుడు సాకారం చేసుకునే పరిస్థితి వచ్చింది.రూ.4,700 కోట్లతో ఫేజ్-1 ప్రారంభం. ఈ ఎయిర్‌పోర్టును మనం చూస్తే.. 20 మే 2015న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నేను వచ్చిన వెంటనే తెలియజేశాను. 7 అక్టోబర్ 2016న కేంద్ర ప్రభుత్వం ఇందుకు ఆమోదం తెలిపింది. దీనికి అప్పట్లో 2,700 ఎకరాలు కావాలని అనుకున్నాం. 2,700 ఎకరాలు అక్వైర్ చేశాం. 2023 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే వీళ్లు వచ్చి మొత్తం టింకర్ చేశారు. ప్రాజెక్టును ఆడుకునే పరిస్థితికి తెచ్చారు. ఇప్పుడు మరలా మొదటికి వచ్చింది. ఒక 500 ఎకరాలు తీసుకోవడం, లేనిపోని సమస్యలు క్రియేట్ చేశారు. శంకుస్థాపన చేసిన దానికి మళ్లీ శంకుస్థాపన చేశారు. మొత్తానికి వారి పిల్ల చేష్టలు, పిచ్చోళ్ల చేష్టలతో దీన్ని అతలాకుతలం చేసే పరిస్థితికి వచ్చారు. నేటివరకు 31.8 శాతం పనులు పూర్తయ్యాయి. నేను ఎయిర్ పోర్టు నిర్మాణ పనులపై సమీక్ష చేయడం జరిగింది. యాదృచ్ఛికంగా ఉత్తరాంధ్ర బిడ్డ రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా ఉన్నారు. ఈ ప్రాజెక్టు కట్టేవాళ్లు, డెవలపర్ కూడా ఉత్తరాంధ్ర వాళ్లే. ఈ ప్రాంతం యొక్క అభివృద్ధి ధ్యేయంగా ఇద్దరూ కూడా దీన్ని డెవలప్ చేయాల్సి ఉంది.ప్రస్తుతం విశాఖపట్నం ఎయిర్‌పోర్టు 2.8 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్టు 4.5 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందించేలా స్టార్ట్ అవుతుంది. దీని కెపాసిటీ 45 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందించే అవకాశం ఉంది. అదే సమయంలో రూ.4,700 కోట్లతో ఫేజ్-1 ప్రారంభిస్తున్నారు. 2200 ఎకరాలు వీరి అధీనంలో ఉన్నాయి, ఇంకొక 500 ఎకరాలు కూడా ఇవ్వడానికి ఆమోదం తెలుపుతున్నాం.
ఎకనమిక్ హబ్‌గా భోగాపురం. వీరంతా స్పష్టమైన యాక్షన్ ప్లాన్ తీసుకుని రావాలి. ఎన్ని ఉద్యోగాలు కల్పించగలరు, ఏ యాక్టివిటీస్ తీసుకొస్తారు, ఎలా అభివృద్ధి చేస్తారనే దానిపై నివేదిక కోరాం. ఈ ఎయిర్ పోర్టు కనుక పూర్తయితే రాయగఢ్, కోరాపూర్, మల్కన్ గిరి, ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుంది. రివ్యూలో కొన్ని చిన్న చిన్న సమస్యలను కూడా మా దృష్టికి తీసుకొచ్చారు. ఒకటి నేషనల్ హైవే నుంచి 6 కిలోమీటర్ల మేర రోడ్ కనెక్టివిటీ, పాత నేషనల్ హైవేలో 12 చోట్ల కనెక్టివిటీ, జంక్షన్లను అభివృద్ధి చేయాలి. ఏ ఎయిర్‌పోర్టుకైనా కనెక్టివిటీ చాలా ముఖ్యం. హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు తీసుకొచ్చాం. ఔటర్ రింగ్ రోడ్డు వల్ల ఎక్కడ నుంచి బయలుదేరినా నేరుగా విమానాశ్రయానికి చేరుకోవచ్చు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్టును కూడా అదేవిధంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. దీంతో ఈ ప్రాంతం ఒక ఎకనామిక్ హబ్ గా తయారవుతుంది. ఇక్కడ యువత వేరే ప్రాంతాలకు వెళ్లే పరిస్థితులు రావు. అలాంటి ప్రాజెక్టులు చాలా చేశాం.
ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటాం ఈరోజు నేను ఇక్కడకు ప్రధానంగా వచ్చింది కూడా మా ఎన్డీఏ కూటమికి ఉత్తరాంధ్ర బ్రహ్మరథం పట్టారు. ఓట్ల వర్షం కురిపించారు. రాష్ట్రమంతా సునామీ, ఆ సునామీలో నెంబర్ వన్ ఉత్తరాంధ్ర. నేను కూడా సందేశం ఇవ్వాలనే ఇక్కడకు వచ్చాను. ఎప్పుడూ కూడా ఓట్లు వేసిన వర్గాలను కానీ, ప్రాంతాలను మర్చిపోవడం సబబు కాదు. అందరికీ న్యాయం చేస్తాం కానీ ఉత్తరాంధ్రకు అదనంగా చేయాల్సి ఉంది. ఆ నమ్మకం కూడా మామీద పెట్టుకున్నారు. నా పర్యటనల షెడ్యూల్ కూడా మీరు చూస్తే జిల్లాల పర్యటనలో మొదటగా ఉత్తరాంధ్రకే వచ్చాను. తర్వాత రాయలసీమకు వెళ్తున్నాను. నేను మీ అందరికీ హామీ ఇస్తున్నాను. 2026, వాళ్లు జూన్ అంటున్నారు నేను ఇంకా ముందే పూర్తి చేయమంటున్నాను. 2026 జూన్ 30న వచ్చి దీనిని ఆపరేషన్ చేయాలి. అందుకు పూర్తిగా సహకరిస్తాం. ఈ ప్రాజెక్టును పరిగెత్తిస్తాం.



రామ్మోహన్ నాయుడుకు చెప్పాను.. నేను పోలవరాన్ని ఎలా అయితే రెగ్యులర్‌గా సమీక్షిస్తానో, మీరు కూడా అలా చేయమని కోరాను. అన్నీ సిద్ధంగా ఉన్నాయి దీనిని పూర్తి చేసే బాధ్యత తీసుకోవాలి. విమానాయానశాఖ మంత్రిగా మీ అనుభవం కూడా ఉపయోగపడుతుంది. అన్ని ఎయిర్‌పోర్టులను చూసినతర్వాత యూజర్స్ ఫ్రెండ్లీ, లేటెస్ట్ టెక్నాలజీస్‌తో ఒక మోస్ట్ మోడరన్ ఎయిర్‌పోర్టు.. విశాఖపట్నం రావాలి దానికి దోహదం చేయమని కోరాను.
నేను మొదటి ఎయిర్‌పోర్టును జీఎంఆర్ కు ఇచ్చినప్పుడు చాలా టెస్ట్ చేశాను. 20-30 నమూనాలు తయారు చేశారు. అప్పుడే దేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు వచ్చాయి. హైదరాబాద్‌తో ప్రారంభమైన తర్వాత వీళ్లు అభివృద్ధి చెందారు, దేశం అభివృద్ధి చెందింది. అభివృద్ధికి ఒక మూలంగా, గ్రోత్ ఇంజన్‌గా విమానాశ్రయాల డెవలప్ రూల్ తయారైంది. అవసరమైతే మళ్లీ వస్తాను. భోగాపురం ఎయిర్‌పోర్టుకు సమాంతరంగా మరో 5-6 ఎయిర్‌పోర్టులు వస్తాయి. కుప్పం, దగదర్తి, నాగార్జునసాగర్ అలాగే మూలపేట కూడా ఆలోచిస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమే. విశాఖపట్నం రుణం తీర్చుకుంటాం. వీళ్లు చూపించిన అభిమానానికి ఎన్ని సమస్యలున్నా సపోర్ట్ గా ఉంటాం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి కూడా పూర్తి సపోర్ట్ ఉండే ప్రాంతమిది. అందుకే టీడీపీ, బీజేపీ, జనసేన కలిసిన తర్వాత ఒక సునామీ క్రియేట్ చేశారు. హిస్టారికల్ విక్టరీ వచ్చింది. ఐ యామ్ వెరీ హ్యాపీ.

## నిబంధనలను అతిక్రమించిన ఆజాద్ ఇంజనీరింగ్ పరిశ్రమ యజమాన్యం




పటాన్చెరు( జన వాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్) సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని మంగంపేట గ్రామంలోని 55 సర్వేనెంబర్ లో గల మంగంపేట గ్రామం నుండి ఉట్ల గ్రామం వరకు గల లింకు రోడ్డును హిటాచి పెట్టి రోడ్డును ధ్వంసం చేస్తుండడంతో సమాచారం తెలుసుకున్న గ్రామ ప్రజలు అక్కడికి వచ్చి ధ్వంసం చేసిన రోడ్డును మళ్లీ అదే హిటాచి తో మరమ్మత్తు చేపించడం జరిగింది ఇట్టి విషయం పై ఎంపీ ఓ సంతోష్ పంచాయతీ కార్యదర్శి కి తెలపగా వారు వెంటనే వచ్చి రోడ్డును పరిశీలించి ఇట్టి పరిశ్రమ యజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పుష్ప గుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు



విశాఖపట్నం :- జనవాహిని న్యూస్ ఇంచార్జ్ :- జులై 11 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా నారా చంద్రబాబునాయుడు అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాలువ పరిశ్రమల భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్ర రావు , తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్. నారా చంద్రబాబునాయుడు కి పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు.

## అడ్రియాల గనిని సందర్శించిన డి.ఎం.ఎస్ (మైనింగ్)



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ రీజియన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ( మైనింగ్) శ్రీ ఎం.నాగేశ్వరరావు, డిడిఎంఎస్ ( మైనింగ్) శ్రీ బి.వెంకన్న గార్లు గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.ఈ సందర్భంగా గనిలోని 1వ సీమ్ ప్యానల్-3 లో చేస్తున్న సాల్వేజింగ్ పనులు, తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించి వివరాలను తెలుసుకున్నారు. ముందుగా వారికి ఏ.పీ.ఏ. జనరల్ మేనేజర్ శ్రీ కె.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వరరావు భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం 3-సీమ్ పంచ్ ఎంట్రీని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని, అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.వారితోపాటు ఏరియా ఇంజనీర్ బి.సీతారామం, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ.రఘురాం, ఎస్ఓయం కె.జనార్ధన్, భద్రతాధికారి ఎం.రమేష్ తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## చింతల్‌తండా ఘటనలో నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తాం : మంత్రి సీతక్క



జానవాహిణి న్యూస్ :- వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం చింతల్‌తండాలో జరిగిన జంట హత్యలపై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ప్రేమ పేరుతో ఉన్మాదిలా మారి, యువతి తల్లిదండ్రులను అతి కిరాతకంగా చంపడం దారుణమన్నారు. ఇప్పటికే నిందితుడిని అరెస్టు చేసినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దాడిలో గాయపడిన యువతికి, ఆమె సోదరుడికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపిన సీతక్క, బాధిత కుటుంబానికి రక్షణ కల్పిస్తామన్నారు. ఇలాంటి దుర్మార్గాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయం పెంచే చర్యలు చేపడతామన్నారు సీతక్క.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు: మంత్రి సీతక్క



రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు బోధించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సీఎం రేవంత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. మహిళా భద్రత, చైల్డ్ కేర్‌పై అధికారులతో సమీక్షలో ఆమె మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా చిన్నారులకు యూనిఫాంలు అందిస్తామన్నారు. అంగన్ వాడీల్లో చిన్నారుల సంఖ్యను పెంచేందుకు 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' పేరుతో జులై 15 నుంచి వారం రోజుల పాటు కార్యక్రమం చేపడతామన్నారు.